

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 18 | ఆగస్టు | 2025 | పేజీలు : 18


## వివాదాలు ఐచ్ఛికంగా పరిష్కరించుకునే

# ప్రక్రియ మధ్యవర్తిత్వం

### హైకోర్టు జడ్జి జస్టిస్ పి.సామ్ కోషి




వరంగల్ లీగల్ ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య): కక్షిదారులు వివాదాలను ఐచ్ఛికంగా సహక రించుకొని పరిష్కరించుకునే ప్రక్రియనే మధ్యవర్తిత్వమని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి,రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.సామ్ కోషి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లా న్యాయ సేవా సంస్థలు గుర్తించిన మధ్యవర్తిత్వ న్యాయవాదులకు 40 గంటల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం మిగతా 2లో..















## పోచమ్మ తల్లికి శ్రావణమాసం మొక్కులు

### గ్రామ దేవతలకు తొలి పూజలు

### అమ్మవారికి బోనం సమర్పించిన మహిళలు



గణపురం రూరల్ ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర శ్రావణమాసం సందర్భంగా ఆదివారం గ్రామస్థులు పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. కుటుంబ సమేతంగా తరలివెళ్లి మొదట గ్రామదేవతల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి పోచమ్మ తల్లికి మహిళలు బోనం సమర్పించారు. అమ్మవారికి చీర సారె నైవేద్యం సమర్పించి ఎదురు పిల్లలను ఇచ్చి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు పండాలని పిల్లాపాప చల్లగా ఉండాలని చల్లని తల్లి పోచమ్మ ను వేడుకున్నారు.

## పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత

### సీఐ మచ్చ శివకుమార్




హనుమకొండ టౌన్, ఆగస్టు 17, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ నక్కలగుట్ట కు చెందిన ఇందిరా అనే మహిళ షాపింగ్ నిమిత్తం హనుమకొండ చౌరస్తాకు రాగా ఆమె తన లక్ష 30 వేల రూపాయల విలువగల ఐఫోన్ ను పోగొట్టుకున్నది సి ఈ ఐ ఆర్ ఫోర్ట్ లో నమోదు చేయడమే కాకుండా వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా హనుమకొండ పోలీస్ లు వెంటనే స్పందించి అట్టి ఫోన్ ని గుర్తించి ఆమెకు అప్పగించినట్లు సీఏ తెలిపారు. ఫోన్ ని గుర్తించి అప్పగించడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది అశోక్ , రావుఫ్ లను సిఐ అభినందించారు.

# వివాదాలు ఐచ్ఛికంగా పరిష్కరించుకునే ప్రక్రియ మధ్యవర్తిత్వం

### హైకోర్టు జడ్జి జస్టిస్ పి.సామ్ కోషి

మొదటి పేజీ తరువాయి..

ఆదివారం ఇక్కడి డిసిసిబి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన క్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ కోసి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడు తూ మధ్యవర్తిత్వం ద్వారా కోర్టు కేసులను గణనీయంగా తగ్గించాలని అన్నారు. మధ్యవర్తిత్వం ప్రపంచీకరించబడిందని, కోర్టుల భారాన్ని చాలా వరకు తగ్గిస్తుందని, శిక్షణ పొందిన మధ్యవర్తులు వారి అపారమైన అనుభవం తో మధ్యవర్తిగా మెలకువలు నేర్పుతారని సూచించారు. మధ్యవర్తిత్వం మొత్తం చట్టపరమైన ప్రక్రియ ద్వారా వెళ్ళకుండానే ఇరుపక్షాల వివాదాలను పరిష్కరించ డానికివీలుంటుందన్నారు. కార్పొరేట్లు, వ్యాపారాలు, కంపెనీలు మొదలైనవన్నీ వారి వివాదాల పరిష్కారం కోసం మధ్యవర్తిత్వాన్ని ఆశ్రయిస్తున్నారన్నారు. మధ్యవర్తిత్వం, రాజీ అనేది ఇరుపక్షాల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి సమర్ధవంతమైనసాధనమని, ఇరువైపుల నుండి ఎటువంటి బాహ్య ఒత్తిళ్ల లేకుండా వారి వివాదాలను పరిష్కరించుకోవడానికి వారికి ఒక వేదికను అందిస్తుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని, వారి మధ్య శాంతి, సామరస్యాన్ని కల్పిస్తుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు అనేక ప్రయోజనాలుకలుగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మధ్యవర్తిత్వం వేగంగా అభివృద్ధి చెందడానికి ప్యానల్ న్యాయవాదులు, పారా





లీగల్ వాలంటీర్లు వారి సేవలను పూర్తిస్థాయిలో అందించాలని అన్నారు. 40 గంటల శిక్షణ కార్యక్రమాన్ని న్యాయవాదులు సద్వినియోగపరచుకొని, మెళకువలు నేర్చుకొని కోర్టు కేసుల కక్షిదారులను మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కుదుర్చుకునే విధంగా ప్రయత్నించాలని కోరారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన మరో హైకోర్టు జడ్జి జస్టిస్ జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ కక్షిదారులు తమంతట తామే వాళ్ల కోపతాపాలను వదిలిపెట్టుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా మధ్యవర్తిత్వం పనిచేస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం అత్యధిక వివాదాలను పరిష్కరించుకోవడానికి సహాయపడుతుందని, మధ్యవ ర్తిత్వం ద్వారా వాణిజ్య సంబంధాలు, వ్యక్తిగత సంబంధాలు చెడిపోకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ,డాక్టర్ కె. పట్టాభిరామా రావు, అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తులు నారాయణ బాబు, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, బార్ కౌన్సిల్ మెంబర్లు దుస్స.జనార్ధన్, బైరపాక జయాకర్,, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ పలువురు, సీనియర్, జూనియర్ మహిళ న్యాయవాదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులు నాలుగు రోజులపాటు టెన్ కోర్టు కాంప్లెక్స్ భవనంలో మహిళ న్యాయవాదుల సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ సిద్ధాంతం కొనసాగిద్దాం

### మాదిగ పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం

### మహా ఆది సేవా సంస్థ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ సీనపల్లి విజయకుమార్

వర్ధన్నపేట ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ కొనసాగిద్దామని మహా ఆది సేవా సంస్థ ఉమ్మడి జిల్లా వరంగల్ ఇన్చార్జ్ సీనపల్లి విజయకుమార్ అన్నారు. మహా ఆది సేవ సమితి(మాస్)మాదిగ కులంలోని పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం చేయడం లో భాగంగా ఆదివారం స్వస్థలం హన్మకొండ జిల్లా, పరకాల మండలం, మల్లక్కపేట గ్రామ నిరుపేద తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ విద్యార్థి దొమ్మాటి రాజు హనుమకొండలోని ఎస్ పి ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుండగా ఫీజు, బుక్స్ నిమిత్తం మాస్ సంస్థ పెద్దలు డాక్టర్ సీనపెల్లి విజయ్ కుమార్, డాక్టర్. సీనపెల్లి విక్రమ్ కుమార్, మారపెల్లి ప్రభాకర్, కలకోల అశోక్ బాబులు విద్యార్థి దొమ్మటి రాజుకు రూ. 30,000 రూపాయలు సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ సిద్ధాంతం మీద మాస్ సంస్థ గత 5 సంవత్సరాలుగా మాదిగ కులానికి చెందిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో 204 మాదిగ విద్యార్థులకి ఇందిలో 48 వైద్య విద్యార్థులకు సహాయం అందించడం జరిగిందన్నారు. మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో 19 మంది వైద్య విద్యార్థులకి




సహాయం చేయడం జరిగినదనీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటివరకు మొత్తం రూ. 25,78,208 రూపాయల సహాయం చేసినట్లు తెలిపారు. ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని మాదిగ కులంలో పుట్టి ఉన్నత విద్యాభ్యశించి వివిధ హోదాలలో ఉద్యోగం చేస్తున్న అంబేద్కర్ వాదులు మాస్ లో సభ్యులుగా చేరి నెల నెల చందాలు వేసుకొని‘ మాస్ ‘ రిజిస్టర్డ్ సంస్థ ద్వారా పేద పిల్లల చదువుకి అవసరమైన సహాయం చేయడం జరుగుతంది అని తెలియచేసారు. ఎవరైనా పేద మాదిగ విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.



## కోటగుళ్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యుల పూజలు

గణపురం,రూరల్ ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సతీమణి వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



## గీసుగొండలో ఘనంగా పోచమ్మ బోనాలు



గీసుగొండ ఆగస్ట్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో శ్రావణ మాసం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్ళ మధ్య ముందుకు సాగారు.అమ్మవారికి చీర సారె నైవేద్యం సమర్పించి ఊరంత చల్లగా,పాడి పంటలు బాగుండాలని ,అందరూ ఆరోగ్యంగా ఉండాలని పోచమ్మ దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు.పోచమ్మ బోనాల పండుగలో జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,కోల కుమార స్వామి,గౌడ సంఘం కుల పెద్ద పొగాకు బిక్షపతి,పొగాకు కిష్టయ్య,దొనికల నవీన్,కోల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు( సోమవారం) ప్రజావాణి రద్దు

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17,మేజర్ న్యూస్ (సూర్య):నేడు (అనగా) ఆగస్టు,18 సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున జిల్లా స్థాయి అధికారులందరూ ప్రత్యేక అధికారులుగా నియమించబడి క్షేత్రస్థాయిలో ఉండటం వలన జిల్లా కేంద్రంలో ఎవరు ఉండరు,కావున ప్రజల సౌకర్యార్థం ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రజలు గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయమునకు రావద్దని ఆయన కోరారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

### తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇంచార్జీ రవి పటేల్



మల్హార్, ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దాసారపు రాజయ్య కుటుంబాన్ని తీన్మార్ మల్లన్న బిసి పొలిటికల్ జేఏసీ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ కౌటం రవి పటేల్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న రవి పటేల్ 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. అధైర్య పడవద్దని తీన్మార్ మల్లన్న పొలిటికల్ జేఏసీ తరుపున ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తాడిచెర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు మేనం సంతోష్, అంతటి శివ, జిల్లా నాయకులు రొడ్డ వంశీ, దాసారపు వంశీ, శివాజీ, కుమార్, వర్ధన్, అరుణ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు వెళ్లే మార్గం చెట్లతో ఇరుకుగా ఉందని ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లిన రైతులు

**రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

**సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు కు ధన్యవాదాలు తెలిపిన రైతులు, నాయకులు**

హనుమకొండ టౌన్, ఆగస్టు 17, మేజర్ న్యూ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామం లో ముదిరాజ్ కులస్తులు వనభోజనాలు కోసం కట్ట మీద మైసమ తల్లి దగ్గరకి పోవడానికి మరియు రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం చెట్లతో ఇరుకుగా ఉందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. రైతుల వినతి మేరకు స్పందించి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు వారి సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించారు. సమస్య తెలియజేయడంతో వెంటనే స్పందించి జెసిబి సాయంతో సహాయంతో సమస్య పరిష్కరించే విధంగా కృషిచేసిన ఎమ్మెల్యే నాగరాజు కు రైతులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.డి బషీర్, సీనియర్, నాయకులు కొండయ్య, యువజన కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షుడు దాసరి కార్తీక్. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్. యువజన కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షుడు భోగి కృష్ణ. ముదిరాజ్ కుల పెద్ద మనుషులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య

### మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్



మల్హార్, ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన జరుపుల సమ్మక్క – సమ్మయ్య నాయక్ ల కూతురు వివాహ వేడుక ఆదివారం అడ్వాలపల్లిలో జరుగగా. ఈ వివాహానికి తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య తో పాటు మండల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు లు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కావ్యం రసాత్మకం, సంగీతం ఆత్మానందం, నృత్యం మనోహరం

## అలరించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి సంగీత సాహిత్య నృత్యోత్సవం

## నగర కళాకారుల భక్తి పూర్వక ప్రదర్శనలు

వరంగల్ లీగల్ 17 ఆగస్టు మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయ మ్యూజిక్ అకాడమీ, బజ్జూరి ఆర్గనైజేషన్, కృష్ణ సొసైటీ నిర్వహణలో సాయి మీరా కల్చరల్ సొసైటీ, ఐడల్ గంధర్వ, అంజలి మీడియా సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆగస్టు 15, 16 తేదీల్లో వరంగల్ స్టేషన్ రోడ్డు రాధాకృష్ణ గార్డెన్ లో నిర్వహించిన సంగీత, సాహిత్య, నృత్యోత్సవ కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలు శుక్ర ,శని వారాల్లో నిర్వహించగా తొలుత శుక్ర వారం హనుమకొండ కు చెందిన కాకతీ య మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకులు, కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రముఖ సంగీత విద్వాంసులు వెనుక పల్లి తిరుపతయ్య, వరంగల్ బజ్జురి ఆర్గనైజేషన్ బజ్జూరి పూర్ణచందర్, నృత్య గురువు దుంపేటి అనిత, రచయితలు ఎర్ర ప్రసూన, సంగీత



గురువు శీలం సుమతి, గాయకులు నల్ల లక్ష్మీనారాయణ, కొక్కొండ వెంకటేశ్వర్లు కర్ణకంటి పోతన చారి పాల్గొన్న ప్రారంభోత్సవ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రారంభించిన కార్యక్రమాల్లో భీమారం విజయ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ముడుంబై మధుబాబు బృందం నాట్యం, అనంతరం మారోజు శశాంక్ భరతనాట్యం, గంప శైలజ బృందం నృత్య ప్రదర్శనలు, దుంపేటి అనిత కూచిపూడి నృత్యాలు, వెంపటి నటరాజ నృత్య కళాక్షేత్రం గోపిశెట్టి భవాని బృందం నృత్యాలు, ఆద్యంతం ఆహుతులను అలరించాయి. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో నందగిరి విశ్వనాధ శర్మ వేణు గానం, ఎన్సీఎల్ కళాక్షేత్రం కొంతం వెంకటేశ్వర్లు బృంద నృత్యాలు అలరించగా, పరావస్తు హర్షిత బృందం, పెండ్యాల జయ శ్రీ రెడ్డి బృందం, నృత్య ప్రవంతి తాడూరు రేణుక బృందం నృత్యాలు, అరుణ రాజ్ కుమార్ బృందం నృత్యాలు ఆద్యంతం అలరించాయి. అనంతరం పొన్నోజు స్వప్న కర్ణాటక గాత్రంతో కార్యక్రమం అలరించింది. అనంతరం శనివారం కొనసాగిన కార్యక్రమాల్లో బొల్లం మాధవి, శీలం సుమతి, టి గౌతమి ,బి భువనల కర్ణాటక సంగీతం ఆహుతులను అలరించాయి. ఈ క్రమంలో ప్రభుత్వ సంగీత కళాశాల అధ్యాపకులు సింగారపు భాస్కర్ బృందాగానం ఆహుతులను అధ్యంతం అలరించగా, కే ధనలక్ష్మి, ప్రొఫెసర్ మాణిక్యాంబ ల వీణ వాయిద్యం అలరించగా, టి శరత్ చంద్ర భక్తి పాటల భగవద్గీత శ్లోకాల గానం ఆద్యంతం ఆహుతులను అలరించాయి.ఈ క్రమంలో కృష్ణుని వేషధారణలో చిన్నారులు నృత్యాలు, కోలాటాలతో అబ్బురపరిచారు. అనంతరం సంకీర్తన మ్యూజిక్ అకాడమీ ఉమ్మడి లక్ష్మణాచారి బృందం కర్ణాటక గాత్రంతో అలరించగా, ఇందారం సుస్మిత బృందాగానం, శ్రీకృష్ణుని గీతాలాపనలు అహుతులను అలరించాయి.పెండ్యాల జయశ్రీ రెడ్డి బృందం, కొంపల్లి భ్రమరాంబ బృందం నాట్య కార్యక్రమాలు





ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ క్రమంలో జి రవళి బృందం,గరిమెళ్ళ పద్మప్రియ బృందం, దేవులపల్లి దివ్య కళాశారద బృందం, పోగుల చైతన్య బృందాలు నృత్యాలతో ఆహుతులను అలరించగా, ముదిగొండ సునీత బృందం, సిరిమల చందస్మిత బృందం, కొంతం వెంకటేశ్వర్ల బృందాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కుమారి అప్పం చందన బృందం, కాలేశ్వరం అనూష రాజకుమార్ శర్మ బృందం, పసుపులేటి సరిత బృందం, ముత్యాల పరమేశ్వర్, వెంపటి శ్రావణి బృందాలు, నృత్యాలతో ఆహుతులను ఆద్యంతం అలరించగా శుక్ర ,శని వారాల్లో నిర్వహించిన సాహిత్య సంగీత నృత్యోత్సవాలు విజయవంతమయ్యాయ.ఈ కార్యక్రమాల్లో పక్కవాయిద్యాలలో వయోలిన్ చిన్నికృష్ణ, రాఘువ శర్మ, మృదంగం కీర్తి లక్ష్మణ్, ఓని విజయ, తబలా చార్లెస్, ఇందారం నాగేశ్వరరావు ఘటంతో రెండు రోజుల కార్యక్రమాల్లో తమ సహాయ సహకారాలు అందించారు. ఈ క్రమంలో కార్యక్రమ ముగింపు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని గీతాలాపనలు, గోపికల వేషధారణలతో, నృత్యాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు.ఈ క్రమంలో సాహితీవేత్త ఘనకోట వెంకట శాస్త్రి రచించిన భగవద్గీత ప్రతులను ఆహుతులకు పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాల నిర్వాహకులు సహాయ సహకారాలు అందించిన వ్యాపారవేత్త బజ్జురి పూర్ణచందర్ మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు అయిన వరంగల్ కళాకారులు శాస్త్రీయ సంగీతాన్ని, శాస్త్రీయ నృత్యాలను రాబోయే తరాలకు అందించి సంస్కృతిని కాపాడాలన్నారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా



పాల్గొన్న కళాకారులను, ఆచార్య ప్రొఫెసర్ వెనుక పల్లి తిరుపతయ్య ను స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఘనకోట వెంకట శాస్త్రి, ఉమ్మడి లక్ష్మణాచారి, ఎన్ లక్ష్మీనారాయణ, బి. శ్రీమన్నారాయణ, రంగు రఘుపతి, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.





# రైతు భీమా కొండంత ధీమా

### భీమా పథకం క్రింద 1,27,418 మంది రైతులు నమోదు

### రైతు కుటుంబాలకు ఆర్ధిక ఆసరా

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 17, మేజర్ న్యూస్: రైతు అకాల మరణం సంభవించినప్పుడు రైతుబీమాపథకం ద్వారా ప్రభుత్వం రైతుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. సహజ లేదా ప్రమాదవశాత్తు మరణాలకు జీవిత బీమా కవరేజీని అందించడం ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఏకారణంతోనైనారైతచనిపోతే, నామినీకి ఎల్ఐసీ నుంచి 10 రోజుల్లోగా 5 లక్షలబీమా పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఒక్కోరైతు కోసం ప్రభుత్వ మే 2,271 రూపాయలను ప్రీమియంగా చెల్లించి, 5 లక్షల రూపాయలను బీమాగా అందిస్తుందని పేర్కొన్నారు. జనగామ జిల్లాలో 1,98,072 మంది రైతులు పాసుపుస్తకాలు కలిగివున్నారని తెలిపారు. రైతుభీమా పథకం క్రింద 1,27,418 మంది రైతులు రిజిస్టర్ అయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా 7,240 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాగా అందులో 4194 మంది రైతుభీమా క్రింద నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇది వరకు భీమా కోసం నమోదు చేసుకున్న రైతులుకు 91.08 శాతం రెన్యూవల్ కూడా జరిగిందన్నారు. 18 ఏళ్ళ నుంచి 59 ఏళ్ళలోపు వయసు ఉన్న రైతులందరు ఈ పథకానికి అర్హులని, ఆధార్ కార్డుపై నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారన్నారు . ప్రతీ ఏడాది కూడా ఆగస్టు 15నే ప్రామాణికంగా తీసుకుని పేర్లను నమోదు చేసుకుంటారని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలున్న ప్రతి రైతుకు రైతు బీమా పథకం వర్తిస్తుందన్నారు. ఎకరం భూమి ఉన్న రైతు నుంచి వంద ఎకరాలున్న రైతుకు కూడా ఒకే రకమైన బీమా వర్తిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకంలో నమోదైనవారు నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా లో రైతు భీమా కింద అర్హులుగా నమోదు చేసుకునేందుకు గడువు ముగిసిందని, జూన్ 5వ తేదీ వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారిని అర్హులుగా పరిగనించారన్నారు. సీసీఎల్ఏ(భూ భారతి) లో లేని భూములున్న రైతులకు బీమా వర్తింపు ఉండదని తాజా సర్క్యులర్‌లో స్పష్టం చేశారు. ఏఈవోల వద్ద ఆయా గ్రామాల జాబితాలు ఉంటాయని పేరు నమోదు చేసుకునే రైతు స్థానికంగా ఉండాలన్నారు . పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, రైతుతోపాటు నామినీ ఆధార్కార్డుల నకలు ప్రతులను, నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఏఈవోలకు ఇవ్వాలని పేర్కొన్నారు. చట్టపరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలన్నారు . లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన కన్నెబోయిన ప్రభాకర్ అనే రైతు గుండె నొప్పి తో సెప్టెంబర్ 19 న మృతి చెందగా నామిని అయిన రైతు భార్య సరిత కి 5 లక్షల రూపాయల భీమా వారి అకౌంట్ లోకి జమ అయిందన్నారు. డబ్బు వారి కుటుంబానికి ఎంతో ఆసరా అయ్యిందని వ్యవసాయం మీద ఆధార పడి జీవిస్తున్న తమకి ఎంతో అండగా ఈరోజు భీమా ఉపయోగ పడిందన్నారు. నర్మెట్ట మండలం వెల్దండ గ్రామానికి చెందిన దొండకాయల నరసింహులు అనే రైతు ఆగస్టు 30 న మృతి చెందగా నామిని అయిన అతని భార్య దొండకాయల కవిత బ్యాంకు ఖాతా లోకి 5 లక్షల రూపాయల భీమా వారి అకౌంట్ లోకి జమ అయినట్టు తెలిపారు. ఈ భీమా సొమ్ము వారి ఇంటి ఖర్చు లకు అలాగే మళ్ళీ వ్యవసాయం కోసం చాలా ఉపయోగపడిందని కలెక్టర్ తెలిపారు.



## కేయంటిపిలో పనులు

## యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### టిజిఐఐసి ఎండి,ఐఏఎస్ - శశాంక



గీసుగొండ ఆగస్ట్ 17 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ,సంగెం మండల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో జరుగుతున్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్,ఐఏఎస్ శశాంక అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద,తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి కెయంటిపిని సందర్శించారు.ఈ సందర్భంగా గణేశా,యంగ్వన్ కంపెనీలో జరుగుతున్న పనులను కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్ఓ వాటర్ ప్లాంట్,బ్రిడ్జి నిర్మాణ పనులను వారు పరిశీలించారు.పనుల్లో వేగం పెంచాలని సూచించారు.కార్యక్రమంలో గీసుగొండ తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి



వర్ధన్నపేట ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య. ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ అక్కడికక్కడ మృతి చెందిన సంఘటన వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లంతా గ్రామానికి చెందిన తూల యాకమ్మ (58) రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో యాకమ్మ శరీరం చిత్తడి చిత్తడి అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న వర్ధన్నపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సును వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పాము కాటుతో వృద్ధురాలి మృతి



భూపాలపల్లి రూరల్ ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన కన్నెబోయిన పెద్ద లక్ష్మి (70)అనే వృద్ధురాలు పాము కాటుతో మృతి చెందింది శనివారం ఇంట్లో భోజనం చేస్తున్న క్రమంలో కాలికి పాము కాటు వేయడంతో వెంటనే జిల్లా ప్రధాన ఆసుపత్రికి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు కుమారుడు విజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న భూపాలపల్లి పోలీసులు తెలిపారు.

# నేత్రపర్వంగా శ్రీవారి పవిత్రోత్సవం

### శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

### రెండవ రోజు కొనసాగిన పూజలు

### పూజా కార్యక్రమాల్లో

### పాల్గొన్న గండ్ర దంపతులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 17 మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రెండవ రోజు నేత్రపర్వంగా శ్రీవారి పవిత్రోత్సవం ఘనంగా జరిగింది. రెండవ రోజు విష్వక్సేన ఆరాధన, మహా సంకల్ప వృద్ధితో మొదలైన శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవ కొనసాగింది.ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు ప్రో. భవనారాయణచార్యులు ఆధ్వర్యంలో అగ్ని మధనం గావించి మహాహోమ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం, నవగ్రహ స్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.







## ఘనంగా సర్వాయి సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

### కటాపూర్ క్రాస్ లో బైక్ ర్యాలీ

తాడ్వాయి ఆగస్టు 17మేజర్ సూర్య న్యూస్ సూర్య : మండలంలోని కాటాపూర్ గ్రామం కల్లుగీత కార్మిక సంఘం సూసైటి అధ్యక్షుడు గడ్డంశ్రీధర్ ఆధ్వర్యంలోకల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నరసయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సర్వాయి సర్దార్ పాపన్న జయంతి సందర్భంగా కాటాపుర సొసైటీలో బైక్ ర్యాలీ నిర్వహించారు.సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమావే సి కల్లుగీత కార్మిక సంఘంలో పనిచేసి మరణించిన అమరుల యాదిలోతలుసుకోని పులి మల్లయ్య గౌడ్ ,దూరి కనకయ్య, గౌడ్ అంజయ్య గౌడ్, తమ్మల్ల సమ్మయ్య గౌడ్, వీరు స్ఫూర్తి ఎల్లవేళలా సంఘానికి పనిచేసి చనిపోయినారు.సర్వాయి సర్దార్ పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం లో జిల్లా కమిటీ సభ్యుడు రంగు సత్యనారాయణ గౌడ్ ,పాలకుర్తి పెద్ద రవీందర్ గౌడ్ ,మాజీ సర్పంచ్ పులి నరసయ్య గౌడ్ ,పులి రవి గౌడ్, పాలకుర్తి వెంకట రామ నరసయ్య గౌడ్ ,పాలకుర్తి మధు గౌడ్ ,బెల్లంకొండ నాగేష్ ,గండు సదయ్య గౌడ్, గండు సదానందం గౌడ్, వడ్లకొండ రాజు గౌడ్ ,గడ్డం రోహిత్ గౌడ్, తడక సాయి గౌడ్ ,తడక పోశాలు గౌడ్, రంగు లాలయ్య గౌడ్, పాలకుర్తి రవి గౌడ్ ,ముంజ ప్రదీప్ గౌడ్, పులి రాజు గౌడ్ ,గండు నరేష్ గౌడ్ ,బొనగాని శ్రీను గౌడ్ ,గట్టు వసంత్ గౌడ్, మార్క ప్రణయ్ గౌడ్ ,తడక హరీష్ గౌడ్, పసిడి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## హైటెక్ కాలనీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



భూపాలపల్లి టౌన్ ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి మంజుర్ నగర్ లోని హైటెక్ కాలనీలో ఉట్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపిక వేశాధారణలు వేసుకొని కృష్ణుడి పాటకి నృత్యాలు చేసారు. ఈ నృత్య ప్రదర్శన కాలనీ వాసులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు, యువతి యువకులు, కాలనిపెద్దలు మూడు విభాగాలు ఎర్పడి మూడు ఉట్లను కోటటడంతో కాలనిలో సందడి వాతావరణం నెలకొంది.ఉట్టికోట్టిన వారికి బహుమతులు అందజేస్తూ, కార్యక్రమంలో పాల్గోన్న పిల్లలకు పెన్నులు,పెన్సిల్స్ బహుమతి గా అందజేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సతీష్ మాట్లాడుతూకృష్ణాష్టమి అనేది ప్రపంచంలోనే అత్యంత విలువైన రోజని, శ్రావణమాసం అష్టమి తిథినాడు రాత్రి 12 గంటలకు శ్రీకృష్ణుడు జన్మించడం జరిగిందని మనం ఈ రోజు శ్రీ కృష్ణాష్టమిగా పిలుచుకోవడం జరుగుతుందని అన్నారు. శ్రీకృష్ణుని జననం కంసుని క్రూరత్వాన్ని అంతమొందించేందుకు, ధర్మాన్ని స్థాపించేందుకు జరిగిందని తెలుపుతూ శ్రీకృష్ణుడు మనకు



భగవద్గీత రూపంలో గొప్ప జ్ఞానాన్ని, ధర్మాన్ని, కర్తవ్యాన్ని ,ధర్మబద్ధంగా జీవించేందుకు ఒక మార్గాన్ని చూపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు బొమ్మకంటి పవన్, లక్ష్మారెడ్డి, సదానందం ,రామారావు,కనకయ్య,క్రాంతి,శ్రీనివాసరావు,జితేందర్, కర్రె రాజు,సతీష్,చల్ల రవిదంర్ రెడ్డి,కుప్పల ప్రభాకర్,కంచర్ల సతిష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు,వరదల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి


**అధికారులు, సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలి**

**యూరియా,ఫర్టిలైజర్స్, ఎరువుల, కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు,**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు వరదల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యంత్రాంగం ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు సిబ్బంది ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలనీ, యూరియా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్≠, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో వర్షాలు, వరదల పరిస్థితిపై ములుగు పర్యటన నుండి వీడియో కాన్ఫరెన్స్







నిర్వహించారు.మహబూబాబాద్ కలెక్టరేట్ నుండి కలెక్టర్, అధికారులు, సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో వరదలు, వాగులు లో లెవెల్ వంతెనలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, గత సంవత్సరం వరదల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, ఈసారి అలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, అన్ని విభాగాల సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు.మండల స్థాయిలో సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో కలిసి కమిటీ ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో రెవెన్యూ, పోలీస్ ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యేలు, ఎంపీలను, సీనియర్ అధికారులను నియమించాలని, వారి సూచనలు, సలహాల ప్రకారం పక్కా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు, అధికారులందరూ క్షేత్రస్థాయిలో వారి కార్య స్థానంలోనే ఉండాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలన్నారు,చెరువులు, వాగులు, కుంటల, వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, పర్యాటక ప్రాంతాల వద్ద పోలీస్ సిబ్బంది భారీకేట్స్ చెక్పోస్టులు నిర్వహించాలని, ఒక్క ప్రాణం నష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు, గత వరదల కారణంగా తాత్కాలిక మరమ్మతులు చేసిన చెరువులు కుంటలు యొక్క పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదాలను సిద్ధం చేయాలన్నారు.జిల్లాలో యూరియా



కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొంతమంది అసత్య, ఉద్దేశపూర్వక వార్త కథనాలు ప్రచురించడం జరుగుతుందని అలాంటివి చేయకూడదని సూచించారు, అందుకు జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల యొక్క వివరాలను సేకరించి వారికి అవసరం ఉన్న మేరకు యూరియాను సరఫరా చేయాలని సూచించారు,రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, ఆగ్రోస్, తదితర షాపుల ద్వారా ఆన్లైన్ విక్రయాల వివరాలను సేకరించాలన్నారు.జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఫ్, బృందాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అధికారులకు జిల్లా యంత్రంగానికి వర్షాలు, వరదలు, యూరియా తదితర అంశాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు.జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని, సిబ్బంది అందరికీ క్షేత్రస్థాయిలో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశామని, కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతానికి ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు లేవని, ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉన్నామని మంత్రి కి వివరించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ఆర్డిఓ కృష్ణవేణి, అన్ని మండల నుండి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సేవయే ప్రధాన లక్ష్యం



## జలగలంచ వాగు పనులు పరిశీలన
### మానవత్వాన్ని చాటుకున్న
### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్

తాడ్వాయి ఆగస్టు 17మేజర్ న్యూస్ సూర్య : ప్రజా సేవే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. శనివారం అకాల వర్షాల వలన తాడ్వాయి ,పసర మధ్య లో ఉన్న జలగలంచ వాగు యొక్క వరద ఉధృతిని పరిశీలించి,జాతీయ రహదారిపై మరమ్మత్తు పనులు జరుగు తుండడంతో భారీగా వాహనాలు ఆగిపోగా,అక్కడికి అప్పుడే వచ్చిన అంబులెన్సులను చూసి అంబులెన్సులకు దారి ఇవ్వండని, ఆగిన వాహనాలను వెంటనే క్లియర్ చేసి అంబులెన్స్ వాహనాలకు దారి ఇచ్చి తన మానవతా విలువలను చాటాడు, ప్రజా సేవలో తాను ఎప్పుడూ ముందు ఉంటానాని చెప్పకనే చెప్పాడు.

పనులు తొందరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్.సి.సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# ఎ.ఐ.యు.కె.ఎస్. తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ ను జయప్రదం చేయండి




### ఎ.ఐ.యు.కె.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి

వర్ధన్నపేట ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 25, 26 తేదీలలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఎ.ఐ.యు.కె.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు.ఆదివారం వర్ధన్నపేట కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్). వరంగల్ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. రైతులు పండించే పంటలకు సరిపడా యూరియా ఇతర ఎరువులు సకాలం లో అందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. రైతులు పండించే అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధర కేటాయించటం లో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. రైతు ప్రయోజనాలను, సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతాంగమంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యచరణ కోసం ఆగస్టు 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభను నిర్వహిస్తున్నామని, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మైదం పాణి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.మోహన్, బాబురావు, రమేష్, యాదగిరి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం పై ప్రభుత్వం స్పందించాలి
### నీట మునిగిన పంట లకు పరిహారం చెల్లించాలి
### బీజేపీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు



గణపురం, ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: పంట నష్టం పై ప్రభుత్వం స్పందించాలని అధిక వర్షాలతో గణపురం మండలంలో మోరంచవాగు ఉప్పొంగడంతో వాగు పరిసర ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను జిల్లా అధికార యంత్రాంగం పరిశీలించి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు జిల్లాలో మరి కొద్ది రోజులు అధిక వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారి చేసిందని, ఇప్పటికే మోరంచ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మండలంలోని సీతారాంపూర్ ధర్మరావుపేట, గణపురం, చెల్పూర్ శివారులో వరద తాకిడికి గురై పంట పొలాలు నీట మునిగాయన్నారు. గత రెండు రోజులుగా వరి పంట నీటిలో మునిగి ఉండటం, పొలాల్లో ఇసుకమేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి సర్వే చేపట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. అదే వి ధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫలస్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆ పథకాన్ని అమలు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## పోనకల్ లో వైభవంగా పోచమ్మ బోనాలు



దుగ్గొండి ఆగస్ట్ 17 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని పోనకల్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను డప్పు చప్పులతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం చీర,సారే సమర్పించారు. మేకలు,కోళ్లతో అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## బొగ్గుల వాగు సమీపంలో రోడ్డు ప్రమాదం
### ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు... ఒకరి మృతి



భూపాలపల్లి రూరల్ ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రం సమీపంలోని బొగ్గుల వాగు వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ కథనం ప్రకారం గడ్డిగాని పల్లి కి చెందిన కొండగుర్ల రాజేందర్ తన మిత్రులతో కలిసి నాగారంలో పొలం పనులు ముగించుకుని తిరిగి తన బైకు పై ముగ్గురు వ్యక్తులు తిరిగి ఇంటికి వస్తుండగా భూపాలపల్లి నుంచి కాటారం వైపు వెళ్తున్న కారు అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. టూ వీలర్ పై ఉన్న రాజేందర్ (30) తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు అతనితోపాటు ద్విచక్ర వాహనంపై ఉన్న అతని మిత్రులు సల్లూరి జలంధర్ గజ్జ వెంకటేష్ లకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హనుమకొండకు తరలించారు. రాజేందర్ తండ్రి నల్ల పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు భూపాలపల్లి మృతుడికి భార్య కూతురు ఉన్నట్లు తెలిపారు.

# నగరం ముంపుకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి



**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక**

**వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు సమన్వయం తో పనిచేయాలి**

**భద్రకాళి బండ్,చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన**



వరంగల్ టౌన్, ఆగస్టు 17, మేజర్ న్యూస్ సూర్య: నగరం ముంపుకు గురికాకుండా ప్రణాళిక ప్రకారం శాశ్వత చర్యలు చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక అధికారులను ఆదేశించారు. ఆదివారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి భద్రకాళి బండ్, చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పర్యటించి సమర్థవంతంగా వరద ముంపు ను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రకాళి చెరువు సమీపంలో లోతట్టు ప్రాంతాల్లో ముంపు గురయ్యే ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, బృందావన్ కాలనీ, సంతోషిమాత కాలనీ గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి 12 మోరీల వద్ద వరద నీటి ప్రవాహం పరిశీలించి, అనంతరం చిన్న వడ్డపల్లి చెరువును పరిశీలించి కట్ట మల్లన్న చెరువు నుండి వచ్చే వరద నీటి వల్ల చిన్న వడ్డపల్లి చెరువును ముంపునకు గురయ్యే సమీప ప్రాంతాలు ఎస్ ఆర్ నగర్, సాయి గణేష్ కాలనీ, ప్రజలను సురక్షితంగా పునరావస కేంద్రాలకు తరలించడం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక అధికారి శశాంక మాట్లాడుతూ నగరం లో వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. వరద నీటి తీవ్రత, స్థాయిని అంచనా వేయాల్సిన అవసరం ఉందని, నగరం లోని లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురికాకుండా భద్రకాళి బండ్ ఇన్ లెట్ వద్ద వాస్తవ సామర్థ్యం ఎంత, ఎంత ఇన్ ఫ్లో వస్తుంది, ఎంత ఔట్ ఫ్లో వెళుతుంది, లెవెల్స్ ఇంత ఖచ్చితం గా ఉన్నప్పటికీ ఎందుకు ఔట్ ఫ్లో వెళుతుంది వంటి విషయాల అధ్యయనానికి ఇరిగేషన్, బల్దియా, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలు సమన్వయం తో స్ట్రీమ్ లైన్ చేసుకోవాలని అన్నారు. సక్రమం గా లెవెల్స్ , సామర్థ్యాన్ని నిర్వహిస్తూ ఇన్ ఫ్లో ఔట్ ఫ్లో కు అనుగుణం గా భద్రకాళి నిలువ సామర్థ్యాన్ని పెంచి వరద ముంపు కు గురికాకుండా నీటిని



నిలువరించేలా చర్య లు చేపట్టాలని తెలిపారు. గ్రీన్ ఏరియా లోకి నీరు చేరకుండా చూడడం తో పాటు లోతట్టు ప్రాంతాలకు వరద ప్రభావితం కాకుండా చూడాలని, నీరు ప్రవహించే గరిష్ఠ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. చిన్న వడ్డేపల్లి ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే క్రమంలో కట్ట మల్లన్న చెరువు నుండి చిన్న వడ్డేపల్లి చెరువుకు నీరు చేరే క్రమంలో మధ్యలో గల లోతట్టు ప్రాంతాల్లో ప్రధాన డ్రైన్ లు, స్టాం వాటర్ డ్రైన్ లు లేకపోవడం వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయని అంతే కాకుండా ఇన్ ఫ్లో వచ్చినప్పుడు గేట్ లెవెల్స్ మేంటెన్ చేస్తూ వంద ఫీట్ల రోడ్ లో ఉన్న ఎస్ ఆర్ నగర్ ప్రాంతం లో అధిక సామర్థ్యం తో మేజర్( పెద్ద) డ్రైన్స్ నిర్మిస్తే సహజ ప్రవాహం ఎప్పటికపుడు వెళ్ళిపోయే అవకాశం ఉందని అన్నారు. అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తూ వర్షాకాలం నేపద్యం లో నగరం లోని ప్రతి చెరువుకు సంబంధించి నీటి ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో కు సమాచారం ప్రతి వార్డు ను ఎప్పటికపుడు అప్రమత్తం చేసే సమాచారం వెళ్లేల ఐసిసిసికు అనుసంధానం చేస్తూ వాతావరణం లో సంభవించే మార్పులను ఆలారం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ కేవలం చేయాలని అన్నారు. అంతకు ముందు నగరానికి చేరుకున్న ప్రత్యేకాధికారిని కమిషనర్ మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమం లో సిఏంహెచ్ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ రవికుమార్ వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ ,గోల్కొండ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## కొక్కుల రమేష్ కు ఉత్తమ సేవా అవార్డు

వర్ధన్నపేట ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో జూనియర్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కొక్కుల రమేష్ కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి చేతుల మీదుగా కొక్కుల రమేష్ కు ఉత్తమ సేవా పురస్కారం అందించినట్లు తెలిపారు. కొత్తపెల్లి గ్రామ జూనియర్ లైన్మెన్ కుక్కల రాజు గ్రామంలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా అధికార యంత్రాంగం గుర్తించి స్వాతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు లభించినందుకు వర్ధన్నపేట మండల విద్యుత్ శాఖ సెక్షన్ ఏఈ బత్తిని తరుణ్ కుక్కల రమేష్ ను అభినందించారు.

# బోనం సమర్పించిన దాస్యం

హనుమకొండ టౌన్, ఆగస్టు 17, మేజర్ న్యూస్ సూర్య: వడ్డేపల్లి పోచమ్మ తల్లికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా ఆదివారం రోజున బోనం సమర్పించారు. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక గౌరవం దక్కిందని అన్నారు.బోనాలను రాష్ట్ర ప్రత్యేక పండుగగా ప్రకటించి ఆలయాల అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతీ ఏడాది లాగే వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల





పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించు కున్నామని తెలిపారు. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉం డాలని ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు . భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సాయంత్రం ఫలరాల బండి ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు, డప్పుచప్పులు ఏర్పాట్లు చేశారు.



# నృసింహ స్వామి సన్నిధిలో భక్తుల రద్దీ

మంగపేట, ఆగస్టు 17, సూర్య (మేజర్ న్యూస్):రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో రద్దీగా మారింది. స్వామివారిని దర్శించుకొనుటకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కాటారంలో ఘనంగా పోచమ్మ బోనాలు



కాటారం, ఆగస్టు 17 , మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు. ఆదివారం ప్రతి ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలి వెళ్లారు.యువకులు కేరింతలు మధ్య బోనాలు, డిజె సౌండ్, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం అమ్మవారికి మహిళలు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. మహిళలు పాడిపంట, కుటుంబాలను చల్లగా చూడాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, సమాజంలో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బొడ్డు రాజబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగింత



చిట్యాల, ఆగస్టు 17 మేజర్ న్యూస్: మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న బాధితుడికి ఆదివారం స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ అప్పగించారు. మండలం లోని నైన్ పాక గ్రామానికి చెందిన ఉడుత మోహన్ ఐదు నెలల క్రితం తన సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ మొబైల్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతకగా మొబైల్ ని హైదరాబాద్ లో ఉన్నట్లు గుర్తించారు. లభ్యమైన మొబై ల్ ఫోన్ ని ఎస్సై శ్రావణ్ కుమార్ బాధితుడికి ఆదివారం అప్పగించారు.

# 19 అడుగులకు చేరిన గణపసముద్రం సరస్సు నీటిమట్టం



### వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సరస్సు లోకి చేరిన వరద నీరు ఆయకట్టు రైతుల్లో ఆనందం

గణపురం ఆగస్టు 17 మేజర్ న్యూస్ సూర్య: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గణప సముద్రం సరస్సు నీటిమట్టం 19 అడుగులకు చేరింది. వారం రోజుల క్రితం వరకు 15 అడుగుల నీటిమట్టం ఉండగా ప్రస్తుత నీటిమట్టం 19 కి చేరింది. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుణ దేవుడిపై భారం వేసి వరి నాట్లు వేసిన ఆయకట్టు రైతులకు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు ఊరటనిచ్చాయి. ప్రస్తుత సరస్సు నీటిమట్టం 19 అడుగులతో పంటలకు డోకా ఉండదనే అభిప్రాయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. సరస్సుకు పై భాగంలో ఉన్న రేగొండ మండలం బాగిర్తి పేట రామన్నగూడెం చెరువు, బుద్ధారం వంగపల్లి వాణి చెరువులు మత్తడి పడితేనే గణపసముద్రం సరస్సులోకి భారీ వరద నీరు వచ్చే అవకాశం ఉంటుంది. రామప్ప దేవాదుల నీరు గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సులోకి వస్తే



రైతులకు మరింత మేలు జరిగే అవకాశం ఉంటుంది.

# మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు



నర్సంపేట ఆగస్టు 17 మేజర్ (న్యూస్ )సూర్యనర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ప్రతి గల్లీకి మెయిన్ పైప్లైన్ వేయడం జరిగినది.గత కొత్త కాలంగా మెయిన్ పైప్ లైన్ నుండి కొన్ని ఇండ్లలోకి పైప్లైన్ కనెక్షన్ ఇవ్వకపోగా.ఇట్టి విషయాని 1వ వార్డు లోని ప్రజలు స్థానిక మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం దృష్టికి తీసుకురాగా.వెంటనే స్పందించి మిషన్ భగీరథ అధికారులకు ఫోన్ చేసి.1వ వార్డు లోని కూచన సుగుణ,బుర్రి ప్రసాద్,గీట్ల మంజుల,గొర్రె ఎల్లయ్య ,ముప్పు సంపత్ మరికొంతమంది ఇళ్లలోకి మంచినీటి నల్ల కనెక్షన్ ఇప్పించడం జరిగినది. వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి కృతజ్ఞతలు తెలియజేశారు.





## సామాజిక రచయిత్రి, ధిక్కార కవి అనిశెట్టి రజిత ఆశయాన్ని కొనసాగిద్దాం

వరంగల్ టౌన్, ఆగస్టు 17, మేజర్ న్యూస్ సూర్య: సామాజిక, ప్రజా కవి కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర కన్వీనర్ గడ్డం శరత్ అధ్యక్షతన ప్రముఖ రచయిత్రి, స్త్రీ వాద కవి, విమర్శకురాలు అనిశెట్టి రజిత స్మారక సభ నిర్వహించారు. సభకు ముఖ్య అతిథి గా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు బి. రమాదేవి హాజరై మాట్లాడుతూ రజిత అక్క మరణం సాహితీ ఉద్యమానికి, ప్రజా సంఘాలకు తీరని లోటు అని అన్నారు, ఆ లోటును వివిధ కవులు, రచయితలు పూడ్చే ప్రయత్నం చేయాలన్నారు. ప్రజా స్వామిక రచయితల వేదిక జాతీయ అధ్యక్షురాలుగా పనిచేసి సమాజ మార్పుకు పాటు పడిందన్నారు. కాళోజీ వారసత్వం పునికి పుచ్చుకొని తొలి తరం తెలంగాణ ఉద్యమకారిణిగా, సారా నిషేధ ఉద్యమంలో పాల్గొని మహిళలను చైతన్య వంతం చేసిందన్నారు. తన రచనల ద్వారా సమాజంలోని కుళ్లు ను కడిగిందని అన్నారు. సభలో మూలవాసి శత కర్త ఎలాగొండ రాములు, రచయిత పిట్ట సాంబయ్య, బుద్ధిస్ట్ మిద్దెపాక ఎల్లయ్య, ఉద్యమ నాయకులు సోమ రామ్మూర్తి, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, పోరిక ఉదయ్ సింగ్, బందేల సదానందం, సూదమల్ల అశోక్, ఇమ్మడి బాబు, ముంజల భిక్షపతి, తెలంగాణ కొమురయ్య, ఎర్ర విజయ్, జెకబ్, లింగాల మాణిక్యం తదితరులు పాల్గొని అనిశెట్టి రజిత కు నివాళులు అర్పించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుడిని పరామర్శించిన తక్కళ్లపెల్లి



నర్సంపేట ఆగస్టు 17 మేజర్ (న్యూస్) సూర్య : ఖానా పురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన సింగర బోయిన మురళి సొంత పనులు చూసుకొని నర్సంపేట నుండి అశోక్ నగర్ కు వస్తుంటే ప్రధాన రోడ్డుపై ట్రాక్టరు ఢీకొట్టగా తీవ్రంగా గాయపడడం జరిగింది. క్షతగాత్రుడిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం తలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండ కు తీసుకెళ్లవలసిందిగా డాక్టర్లు సూచించగా హన్మకొండలోని ఆరేపల్లిలోని ప్రతిమ రిలీఫ్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తూ ఐసీయూలో ఉండగా ఈరోజు ఆసుపత్రికి వెళ్లి శతకాత్రుడిని ప్రత్యక్షంగా దీక్షించి ఆరోగ్య స్థితిగతులను కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స అందిస్తున్న న్యూరో సర్జన్ డాక్టర్ను మురళి యొక్క స్థితిగతిపై మాట్లాడి మెరుగైన వైద్యని అందించవలసిందిగా డాక్టర్ ని కోరడం జరిగింది. మురళి తల్లిదండ్రులు మల్లమ్మ వెంకన్న లను ఓదార్చి పోలీస్ స్టేషన్ ద్వారా తగు న్యాయం చేసేటట్టుగా తగు న్యాయం చేస్తారని ధైర్యం చెప్పడం జరిగింది. తన వెంట అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు కూస మునిందర్,బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్, నడిపెల్లి భరత్,జాడి కిరణ్ ,దొడ్డ కిరణ్,నిమ్మల రమేష్,దుర్గం సతీష్,సింగర బోయిన లచ్చయ్య,పోలు రవి ఇంకా పలువురు మహిళలు ఉన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి సీతక్క



గోవిందరావుపేట, ఆగస్టు 17 (మేజర్ న్యూస్ సూర్య) : గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామానికి చెందిన గుంట చిన్నన్న అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వారికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణితో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల ,ఆగస్టు 17, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.




## కన్నాయిగూడెం కల్లు గీత కార్మిక సంఘం ఏకగ్రీవ ఎన్నిక

### మండల అధ్యక్షులుగా పాలకుర్తి శ్రీధర్

కన్నాయిగూడెం, ఆగస్టు 17(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గూర్రేవుల తాటి వనంలో ఆదివారం రోజున కల్లు గీత కార్మిక సంఘం సమావేశం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు పాలకుర్తి శ్రీధర్ గౌడ్, కార్యదర్శి తాటి యాదగిరి గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు మారగోని రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి తాటి రాజశేఖర్ గౌడ్, ఉపాధ్య క్షులు తాటి లచ్చులు గౌడ్, కోశాధికారిగా బత్తిని ఎల్లాస్వామి గౌడ్ ను ఎనుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడు తూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సొసైటీకి తాటి చెట్లు పెంపకం కోసం 10 ఎకరాల భూమిని కొని ఇవ్వాలని,ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన సొసైటీ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పునరుద్ధరణ చేసి మాట నిలుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తండ ప్రభాకర్ గౌడ్,పాలకుర్తి కుమారస్వామి గౌడ్,పాలకుర్తి వెంకటేశ్వర్లు గౌడ్,పాలకుర్తి మధు గౌడ్,పాలకుర్తి బిక్షపతి గౌడ్,తాటి రాజబాబు గౌడ్ ,దేవ రకొండ మోహన్ గౌడ్,తడూరి శ్రీధర్ గౌడ్,కోర్కొక్కుల లక్ష్మి నారాయణ గౌడ్,తాటి కనకసేన గౌడ్,తాటి నాగేష్ గౌడ్,కోడూరు చంటి గౌడ్,బీమని నరేష్ గౌడ్,కొరకొక్కుల దీపక్ గౌడ్, తాటి రాజు గౌడ్,అరెల్ల బాలరాజు గౌడ్,చీకటి సందీప్ గౌడ్,పాలకుర్తి సంతోష్ గౌడ్ మరియు 50 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.







# భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు



## మండలవ్యాప్తంగా ఆలయాల సందడి

రేగొండ, ఆగస్టు 17, మేజర్ న్యూస్ (సూర్య): మండలవ్యాప్తంగా గ్రామాలలో ఆదివారం పోచమ్మ బోనాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే గ్రామాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ప్రతి ఇంటిలో మహిళలు సాంప్రదాయ పద్ధతిలో బోనాలు సిద్ధం చేసి, ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లారు. డప్పుల మోగింపు, యువకుల కేరింతలు, తాండవ నృత్యాలు గ్రామ వీధులను సందడితో నింపేశాయి. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పశువులు ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబాలు క్షేమంగా ఉండాలని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తిశ్రద్ధలతో కోళ్లు, మేకలు బలి ఇస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు కుటుంబ సభ్యులు ఏటా ఒక బోనం తప్పక సమర్పించుకోవడం తమ సంప్రదాయమని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా బంధుమిత్రులు ఒకే చోట చేరి విందు వినోదాలు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. వంటలు, పాటలు, ఆటలతో గ్రామాలు ఉత్సాహంగా మారాయి. సుదీర్ఘకాలంగా వస్తున్న బోనాల సంప్రదాయాన్ని కాపాడుతూ పెద్దలు, యువత కలిసి పాల్గొనడం విశేషంగా నిలిచింది. గ్రామ దేవత పోచమ్మ తల్లికి అర్పించిన భక్తిశ్రద్ధలు మతపరమైన విశిష్టతను చాటడమే కాకుండా, గ్రామాల్లో



సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. బోనాల సందర్భంగా ప్రజలంతా ఒకచోట చేరడం వలన స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోచమ్మ తల్లి ఆలయాలన్నీ భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



## 26 ఏళ్ల అనంతరం పాత మిత్రుల కలయిక

రేగొండ, ఆగస్టు 17, మేజర్ న్యూస్ (సూర్య) : 1998-1999 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సమీపంలోని ఫంక్షన్ హాల్లో ఈ వేడుకను నిర్వహించారు. మండలంలోని లింగాల క్రాస్ వద్ద ఉన్న భారతీ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 26 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలవడం హర్షదాయకంగా మారింది. పాత మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థి దశలో గడిపిన మధుర క్షణాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సత్కరించి పాదాభివందనాలు చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 26 ఏళ్ల అనంతరం తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఎదిగి, సన్మానించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజంలో ఇంకా మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. గురువులు బోధించిన పాఠాలు, వారి క్రమశిక్షణ, ఆశీస్సుల వలననే ఈరోజు వివిధ రంగాల్లో విజయాలను సాధించామని గుర్తుచేసుకున్నారు. ఇకముందు కూడా తరచుగా కలుసుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, మల్లికార్జున రావు, నాగేశ్వర్ రావు, ప్రసన్నత రావు, రత్నకుమార్, శంకర్ రావుతో పాటు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించండి

**బీసీలు రాబోయే ఎన్నికల్లో పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకోని, గ్రామాలలో బీసీల జెండా ఎగురవేయాలి**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



హసన్పర్తి, ఆగస్టు 17, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా నిర్వహిస్తున్న బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను గౌడ కులస్థులు, ఇతర బహుజన కులస్థులతో కలిసి గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా జిల్లాల కలెక్టర్ల కార్యాలయంలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించబోయే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని బలంగా నిరూపించాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడిన పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులంతా ఏకమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన వాదాన్ని గెలిపించుకోవాలని ఆయన కోరారు. అలాగే గ్రామ దేవతల గుళ్ళ నిర్మాణంతోనే బహుజనులు ఏకమవుతారని భావించి, ఆనాడే గ్రామదేవతల గుళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టి బహుజన రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆలోచన విధానాన్ని ప్రస్తుతం మన బహుజనులు అనుసరిస్తున్నారని, త్వరలోనే బహుజన రాజ్యం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేలా బహుజనులంతా ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే సోమవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ ఉత్సవాలకు గౌడ సోదరులు, బహుజనులంతా అధిక సంఖ్యలో రావాలని వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ట్రంప్ కవ్వింపు చర్యలను ధీటుగా ఎదుర్కోవాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు- వీరగోని శంకరయ్య**



గీసుగొండ ఆగస్ట్ 17 మేజర్ న్యూస్ (సూర్య): భారత్పై సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు వీరగోని శంకరయ్య ఆరోపించారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంపు తమ దేశానికి వచ్చే భారత ఎగుమతులపై 25 శాతం సుంకాలు అమల్లోకి వస్తాయనీ చెప్పడం, ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ ప్రకటనపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం స్పందించి,జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి తాము అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయంలో స్పష్టత లేదన్నారు.ట్రంపు కవ్వింపు చర్యలను ప్రధాని మోడీ ధీటుగా ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో మడ్డి రాజారామ్,సారంపల్లి రత్నాకర్ రెడ్డి, ఎంఏ పాష తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

**సమస్యల పరిష్కారంలో జాప్యం సరైంది కాదు**

**దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్ ఒక్కటే**

**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ**



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఆగస్టు 17 మేజర్ న్యూస్: జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని, పాలకుల వైఖరిని ఐక్యంగా ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ జర్నలిస్టు యూనియన్ లకు చెందిన నాయకులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వారందరికీ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. అదేవిధంగా అంతకుముందు సభ్యత్వం తీసుకున్న ఫెడరేషన్ సభ్యులకు ఫెడరేషన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా...జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, మండల స్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఒక యూనియన్ తమ జేబు సంస్థగా మార్చుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ, జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించిన జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల్, పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి సాదిక్, తదితరులు పాల్గొని మాట్లాడారు. టీడబ్ల్యూజేఎఫ్ లో చేరిన వివిధ పత్రికలు, న్యూస్ చానళ్ళ జిల్లా రిపోర్టర్లు, ఆర్సీ ఇన్చార్జిలను ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బండారి రాజు, పెండ్యాల రంజిత్ కుమార్, బత్తుల మహేష్, సల్వల తిరుపతి, మార్క మురళి, తిరుపతి, చారి, రాజు, రాజేందర్, సమ్మయ్య, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల హక్కులను సాధించుకొనుటకు ఉద్యమించాలి



పరకాల, ఆగస్టు 17, మేజర్ న్యూస్ సూర్య: ఈత కార్మికుల చైతన్యమై హక్కులను సాధించుకొనుటకు ఉద్యమించాలని కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్ లు అన్నారు. ఆదివారం పరకాల మండల అధ్యక్షులు మార్క రామన్న గౌడ్ ఆధ్వర్యంలో అమరుల యాది గీతా కార్మికుల చైతన్య యాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికుల కు సేవలందించిన వారిని స్మరించుకునే అనవాయితీ కల్లు గీతా కార్మిక సంఘానికి ఉందని, సంఘానికి సేవలందించిన వారిని స్మరించుకుంటూ వారి అడుగుజాడలో నడవాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గట్టు శ్రీధర్ గౌడ్ ,గునిగంటి బుచ్చి రాములు గౌడ్, దామెర మండల అధ్యక్షులు బునగాని రమేష్ గౌడ్, బుర్ర రాజమౌళి, ఆముదాల పల్లి తిరుపతి, గట్టు రవి గౌడ్ బుర్ర విజయ్ గౌడ్, చిర్ర హరీష్ గౌడ్ , శ్రీధర్ గౌడ్, రాము గౌడ్, రాజేందర్ గౌడ్, సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అగస్ట్ 17):శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు పాలమాకుల లక్ష్మి కృష్ణ ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా ఆదివారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల జనగామ ధర్మాకంచ, చమన్, గుండ్లగడ్డ కాలనీ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జనగామ ధర్మాకంచ కాలనీ నుండి గుండ్లగడ్డ వరకు ఈ కార్యక్రమం జరిగింది. హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమం లో జనగామ పట్టణ 14 వార్డ్ మాజీ కౌన్సిలర్ పేర్ని స్వరూప ఆంజనేయులు, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు మని, బింరాజు మరియు జనగామ, భువనగిరి, చేర్యాల, కమిటీ సభ్యులు మరియు ధర్మాకంచ కాలనీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



**దేవరుప్పుల ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు కోల మహంకాళి ఊడుగు సరళ బండి శ్రీహరి అలిసిరి నరేంద్రబాబు అలిసిరి నిర్మల బుర్ర పల్లవి లకు సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎం సహాయనిధి పథకం ఆపదలో కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య మండల సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి పల్లపు రవి బబ్బురి బాలరాజు రేగటి సోమన్న తోటకూరి వెంకన్న జక్కుల గంగరాజు నీలారాపు నరేష్ పర్రె-పాటి అంజనేయులు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడుకోవాలి

**- మండల వ్యవసాధికారి అబ్దుల్ మాలిక్**



**గూడూరు ఆగస్టు 17మేజర్ న్యూస్( సూర్య ):** రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు ఆయన ఆదివారం రోజు విలేకరులతో మాట్లాడుతూ గూడూరు మండలంలో ఇప్పటివరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆగ్రోస్ సెంటర్ ప్రైవేట్ షాపులకు మొత్తం కలిపి 1100 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని రైతులకు సరిపడ యూరియా తెప్పించడం కోసం అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని అలాగే రైతులు యూరియా వాడకంను తగ్గించి నానో యూరియా ను వాడుకోవాలి నానో యూరియా కూడ బాగానే పనిచేస్తుందని అబ్దుల్ మాలిక్ అన్నారు.

## జక్కిడి శివ చరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్



**కేసముద్రం, ఆగస్టు 17:** శంషాబాద్ జీఎంఆర్ ఏరీనా లో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,దివ్య రెడ్డి వివాహ మహెూత్సవానికి యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట అఖిల్ కుమార్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షు డు హరి కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్, బానోత్ అభి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నాటు వేసి నిరసన తెలిపిన ఎం సిపిఐ( యు) పార్టీ నాయకులు




**గూడూరు ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య ):** ఆదివారం రోజు మండల ఎం సి పి ఐ( యు) పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వరి నాట్లు వేసి నిరసన తెలియజేశారు అనంతరం నూకల ఉపేందర్ ఎం సిపిఐ(యు) పార్టీ మహబూబాద్ జిల్లా సహా కార్యదర్శి మాట్లాడుతూ గూడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న ఆర్టీసీ ప్రాంగణం ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం బురదమయం కావడంతో నిత్యం భద్రాచలం హైదరాబాద్ వరంగల్ మంచిర్యాల కరీంనగర్ భూపాలపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే చిన్నపిల్లలు ముసలి వాళ్లు మహిళలు పురుషులు బస్సు ఎక్కలేని పరిస్థితి ఏర్పడింది. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో నాటువేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని. గతంలో అనేక పత్రికలు మీడియా సంస్థలు కథనాలు ప్రచురించడం జరిగిందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ప్రజాప్రతినిధులు మంత్రుల ద్వారా సిసి మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ నేటి వరకు సిసి ఏర్పాటు చేయకపోవడం వలన బస్టాండ్ ప్రాంగణం మొత్తం బురదమయమై ప్రతిరోజు ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో సీసీ ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండ గాని సత్తయ్య ,రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...



**- బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వీరు నాయక్ ఆధ్వర్యంలో రాస్తారోకో**

**కేసముద్రం, ఆగస్టు 17:** రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని, వెంటనే సరిపడ యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యం లో ఆదివారం మున్సిపల్ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులు వ్యవసాయాన్ని పండగలా చేసుకున్నారని,నేడు యూరియా కోసం రైతులు నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు. కాగా ఎస్ఐ మురళీధర్ రాజ్ పోలీసు బలగాలతో రాస్తారోకో చేస్తున్న ప్రదేశానికి చేరుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో ధన్నసరి సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న, కేసముద్రం విలేజ్ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్, ఇంటికన్నె మాజీ సర్పంచ్ ఘనపారపు సరిత రమేష్,ఎన్నామల ప్రభాకర్ ,బానోత్ వెంకన్న నాయక్,కొమ్ము రాహుల్ సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వల్లందాస్ రవి, రడం శ్రీనివాస్, మోడెం రవీందర్ గౌడ్,సాయి, ఏకరాజ్యం మాజీ ఎంపీటీసీ చందు నాయక్, కడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగికి ఆర్థికసహాయం అందించిన ప్రభుత్వ ఉద్యోగులు

**నెల్లికుదురు ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య):** మండల కేంద్రానికి చెందిన బూర్గులఅంబేద్కర్ ఇటీవలె ప్రమాదవశాత్తు గాయపడడంతో గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘంఆధ్వర్యంలో అంబేద్కర్ యోగక్షేమాలను అడిగి తెలుసుకునిఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలోప్రభుత్వ ఉద్యోగులు పులి ప్రసాద్, వెన్నం భాస్కర్ రెడ్డి, మైసాలు, బీరవెల్లి వేణు,ఉపేందర్, లక్ష్మణ్, సులేమాన్, వేముల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# పోలీసులు ప్రజల కోసం ప్రతిక్షణం అందుబాటులో ఉంటారు

## - పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అందజేత ఎస్ఐ సురేష్



**నర్సింహులపేట ఆగస్టు 17 సూర్యా మేజర్ న్యూస్ :** ఆదివారం కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 50,000 వేల రూపాయల విలువ గల 2 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగిందని ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది దీనిని కమ్యూనికేషన్ కోసం ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి ఓ టి ( ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సిఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్ఐ సురేష్ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనేసీ ఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు, ప్రజల కోసం పోలీసు ప్రతిక్షణం అందుబాటులో అంటారు, సమస్యలు వస్తె పోలీసు సేవలు వినియోగించుకోవాలని పోలీసులు మనకోసం ఉన్నారన్న భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు పోలీస్ టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు ఎస్ఐ సురేష్ మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు 444 బస్తాల యూరియా పంపిణీ

- రైతులకు నేడు సైతం యూరియా పంపిణీ చేస్తాం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న
- యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఎస్ఐ మురళీధర్ రాజ్



**కేసముద్రం,ఆగస్టు 17:** కేసముద్రం,ధన్నసరి ప్రాథమిక సహకార సంఘాలకు కేటాయించిన 20 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు ఆదివారం పంపిణీ చేసినట్లు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తెలిపారు. ఆదివారం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ..మండలం లోని రెండు సొసైటీలకు 10 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా అలాట్ కాగా కేసముద్రం రైతు వేదిక యందు వ్యవసాయ శాఖ, సొసైటీల ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో మహిళలకు, పురుషులకు వేరు వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేసి మండలానికి వచ్చిన 444 బస్తాల యూరియాను ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున భూమి పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కార్డులను పరిశీలించి రైతులకు కూపన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పీఏ సీఎస్ కేసముద్రం కు కేటాయించిన యూరియా ఆదివారం ఉదయం రావడంతో వారికి కేటాయించిన యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ధన్నసరి సొసైటీకి రావలసిన యూరియా ఆదివారం సాయంత్రం వరకు వస్తుండడంతో సోమవారం ఉదయం పంపిణీ చేస్తామని చెప్పి రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. రైతులకు టోకెన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత కొంత మంది రైతులు,నాయకులు యూరియా కోసం మెయిన్ రోడ్డుపై ఆందోళనకు దిగగా మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ అక్కడకు చేరుకొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వర్షం కారణంగా రెండు రోజుల నుంచి యూరియా రావడం ఆలస్యమైందని, రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,త్వరలో రైతులకు కావలసిన యూరియాను తెప్పించి పంపిణి చేస్తామని తెలిపి రాస్తారోకోను విరమింప చేశారు. కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ..మండలానికి వానాకాలం సీజన్ 2025-26 లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,ఆగ్రో రైతు సేవ కేంద్రాలు, రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా 1125 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు.రెండు,మూడు రోజులలో రైతులకు కావలసిన యూరియా వస్తుందని, రైతులెవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు,సింగిల్ విండోస్ సీఈఓ లు, సిబ్బంది,పోలిస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా హాజ్రత్ జాన్పాక్ అమిరోద్దీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు

## - సుదూరప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**కేసముద్రం, ఆగస్టు 17:** మహబుబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లోని హజ్రత్ జాన్పాక్ అమీరోద్దీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ దర్గా ముజాఫర్ లుగా షేక్ సర్వర్, షేక్ కరీంల ఆధ్వర్యంలో జరుగిన ఉర్సు ఉత్సవవాలు శనివారం రాత్రి ప్రారంభం కాగా,పూర్వం నుండి ఈ సందల్ (గంధం) వరంగల్ వారు మహ్మద్ ఆసీఫ్ అలీ, జిలానీ, ఫాఇమ్లు తీసుకోని వచ్చిన సందల్ (గంధం) ఉరేగింపుగా బయలుదేరి అర్ధరాత్రి దర్గాను చేరుకున్నాయి. అనంతరం ఖవాలి కార్యక్రమం నిర్వహిం చారు. ఆదివారం పెద్దఎత్తున ఉర్సు (ఫాతియా) ఉత్సవాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కాగా ఈ ఊర్సు ఉత్సవాలకు సూదుర ప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్, ఆదిలాబాద్, జనగామ, ఆలేరు,నల్గొండ,వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం నుండి వేలాది భక్తులు వచ్చి సందర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షు లు ఎండీ యాకుబ్ పాషా, ఎస్కె యూసుఫ్, కార్యదర్శి ఎండీ హాజరోద్దీన్, కమిటీ సభ్యులు ఎండీ మహ్మద్, ఎండీ సైదులు,యాకుబ్ పాషా,ఎండీ మైబెల్లి, ముబారక్ అలీ,ఎస్కె జామలోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ పోలీస్..

## - ఆత్మహత్య చేసుకునే వ్యక్తిని కాపాడిన పోలీసులు




**కేసముద్రం ఆగస్టు 17:** భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించగా సమాచారం అందుకున్న బ్లూ కోట్ పోలీసులు స్పందించి సదరు వ్యక్తి ప్రాణాలను కాపాడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ కు చెందిన బండి బాలు అనే వ్యక్తి కేసముద్రం రైల్వే స్టేషన్ లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు 100కు డయల్ చేసి చెప్పాడు. వెంటనే స్పందించిన బ్లూ కోల్ట్ సిబ్బంది ఎండీ.అలీం, రామకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రైలు పట్టాలపై పడుకున్న బాలును స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం అతని సమస్యను అడిగి తెలుసుకోగా,తన భార్య కాపురానికి రావడం లేదని చెప్పడంతో, ఆమెతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి తాము కృషి చేస్తామని చెప్పి బాలును సమీప బంధువుకు అప్పగిం చారు. కాగా ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించిన బాలును కాపాడిన పోలీసులను ప్రజలు శభాష్ పోలీస్ అని అభినందిస్తున్నారు.

## బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్‌గా హెచ్ అశ్విన్

- పట్టణ ప్రధాన కార్యదర్శిగావరిపెల్లి వెంకటేష్







**నెల్లికుదురు ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య)** బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ గా,పట్టణ ప్రధాన కార్యదర్శిగా తమను నియమించినట్లుఅశ్విన్,వెంకటేష్ తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలోబిఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షులుచిర్రయాకాంతం,మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి లు మండల యూత్ ప్రెసిడెంట్ గా హచ్అశ్విన్, పట్టణ ప్రధానకార్యదర్శిగావరిపెల్లి వెంకటేష్ లకు నియామకపత్రాన్నిఅందజేశారు. అనంతరం అశ్విన్,వెంకటేష్ లు మాట్లాడుతూ పార్టీబలోపేతానికి కృషి చేస్తామని,రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ విజయానికి కృషిచేస్తామని అన్నారు.తమపైనమ్మకంతోనియమించినందుకుడివిజన్ అధ్యక్షులు ,మండల పార్టీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి,బత్తిని అనిల్,నాయకులుపులి రామచంద్రు,ఎండి రెహమాన్,వీరగాని మల్లేశం,బిక్కు నాయక్,యూత్ నాయకులు పొన్నం రాము,కడారివెంకటరమణ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం చెరువును సందర్శించిన డిఎస్పి తిరుపతిరావు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 17:** మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి బయ్యారం చెరువు మత్తడి మూడు అడుగుల ఎత్తులో వరద నీరు కిందకు మత్తడి నుండి దిగువకు ప్రవహించడంతో మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు చెరువును ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనకారణంగా అతి భారీ వర్షాలు వస్తాయని,వాతావరణ సూచన మేరకు మండలంలోని ప్రజలు లోతట్టు గ్రామ ప్రజలు అలర్ట్ గా ఉండాలని అన్నారు.అత్యవసరమైతేనే బయటకు రావాలని ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని అన్నారు. డిఎస్పీ వెంట సిఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి, ఇరిగేషన్ ఏఈ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

- ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడిపల్లి ఐలయ్య
- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మారెపాక జేమ్స్
- జేమ్స్ ను అభినందించిన ఉపాధ్యాయులు



**కేసముద్రం,ఆగస్టు 17:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ఎస్జిఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యం లో ఆదివారం జిల్లా స్థాయి 15 సంవత్సరాల వాలీబాల్ విభాగంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు జరిగిన సెలక్షన్స్ లో 70 బాలురు, 30 మంది బాలికలు పాల్గొన్నట్లు ఐలయ్య తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18,19 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని గురుకుల్ విద్యా పీట్ నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఎస్ జి ఎఫ్ ఐ సహాయ కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య,డి. సునీల్, మాజీ ఎస్ జి. ఎఫ్.డీ ఎస్ శంకర్ నాయక్ తెలిపారు.కాగా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి మారెపాక జేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెడుపల్లి ఐలయ్య తెలిపారు. జేమ్స్ ఎంపిక పట్ల వ్యాయామ ఉపాధ్యా యులు వేల్పుకుంట మధుకర్ ప్రధానోపాధ్యా యులు కూలి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు మారెపాక జేమ్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యా యులు నాగేశ్వర్, సురేష్, ప్రణయ్, వి.శంకర్, దేవేందర్, నసీర్, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- తెలంగాణ సమరయోధులుగా గుర్తించండి
- ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 17:** తెలంగాణ రాష్ట్రంలో 1200 మంది అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా



ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అమరుల సాక్షిగా ఉద్యమ సమయంలో పోలీసుల బూట్ల చప్పుళ్లతో, తుపాకి తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించినందుకు అనేకమంది ఉద్యమకారులను సమైక్య పాలకులు జైల్లో నిర్బంధించి కోర్టుల చుట్టూ తిప్పి సంతోషించారేమో కానీ తెలంగాణ ప్రజలు ఆంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని మరచిపోవద్దని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని, వారికీ రావలసిన గుర్తింపు రాలేదని గత ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే ఎత్తలేదని ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగానంపారాని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పడంతో ఉద్యమకారులు ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకీ తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని, త్యాగల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణలో త్యాగం ఒకరిది భోగం మరొకరిది అని ఆయన అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలైన 250 గల ఇంటి స్థలం,మరియు 25 వేల రూపాయల పెన్షన్, ఉద్యమ కారుల 10,000 వేల కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని,సంక్షేమ పతకాలలో ఉద్యమ కారులకు ప్రాధాన్యత ఇవ్వాలని,మిగతా రాయితీలు కల్పించి జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగానే మన రాష్ట్రంలో కూడా వెంటనే ప్రక్రియ చేపట్టాలని నాయిని శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్ద వెళ్లరాదు
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్



**మరిపెడ,ఆగస్టు 17,మేజర్ న్యూస్(సూర్య):** స్థానిక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ అన్నారు.గత రెండు రోజుల నుంచి జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడ్జెర్ల చెరువు,పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జి నీ సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి మునిగిన రోడ్లు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని చేపల వేటకు వెళ్ళొద్దని పశువుల కాపరులు చెరువులు వాగులు దాటవద్దని యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు.అనవసర ప్రయాణాలు చేయరాదని అత్యవసర సమయాలలో డయల్ 100కు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.చెరువులు వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదన్నారు.వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలను సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నెంబర్ కు కాల్ చేయవచ్చు అన్నారు.ఈ సందర్శనలో వారి వెంట మరిపెడ సీఐ రాజకుమార్,ఎస్సై సతీష్ సిబ్బందిలో ఉన్నారు.



## శ్రీ సోమేశ్వర ఆలయంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ప్రత్యేక పూజలు





**పాలకుర్తి ఆగస్ట్ 17 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.హుస్సేన్ నాయక్ ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, ప్రసాదం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న గోశాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలి

### - ప్రత్యేక అధికారి మరియన్న



**నెల్లికుదురు ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య)** వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రత్యేక అధికారి జీనుగు మరియన్న అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ప్రత్యేక అధికారి జి.మరియన్న సందర్శించారు.ఈసందర్శనలో అధికారులు విద్యార్థులతోకలిసిభోజనంచేసి, పాఠశాలలో అందిస్తున్న విద్యా,వసతి,భోజనసదుపాయాలను పరిశీలించిన అనంతరం మరియన్న మాట్లాడుతూ విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులోముందుకుసాగాలనిప్రోత్సహించారు. అధికారులు విద్యార్థులు, సిబ్బందికి ఋతుపవన కాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగానీటి పరిశుభ్రత పాటించాలని, పాఠశాలలో నీరు నిల్వ ఉండనివ్వకూడదని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, శుభ్రమైన ఆహారం తీసుకుంటూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.జ్వరం, వాంతులు,విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చందా నరేష్,ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# బయ్యారం మండలంలో అదనపు కలెక్టర్ విస్తృత స్థాయి పర్యటన



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 17:** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం జిల్లాలో వరదల వలన సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ స్థాయి నుండి ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది వరకు క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకొవడానికి సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం,మంత్రి ఆదేశించినందున ఆదివారం అందరూ వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులలో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, బయ్యారం మండలంలో పెద్ద చెరువు,నామాలపాడు (లో లెవెల్ వంతెన)మండలానికి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.అలాగే మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి బృందం తో కలిసి చెరువులు, కుంటలు ,వాగులు, వంతెనలు, బ్రిడ్జిలు తదితర అన్ని సమస్యత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందని,సామాన్య ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు.ఇప్పటికే జిల్లాలో విపత్తుల నివారణ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, బృందాలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని, అధికారులు హెడ్ క్వార్టర్ మైంటైన్ చేస్తూ ఉన్నారని పూర్తిస్థాయిలో ప్రస్తుతానికి జిల్లాలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని జాయింట్ కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు,హరిప్రసాద్,డాక్టర్ కిరణ్ కుమార్,స్థానిక తహసీల్దార్ నాగరాజు,సీఐ రవి కుమార్,ఎంపీడీవో విజయ లక్ష్మి, సంబంధిత ఇరిగేషన్ ఆర్ అండ్ బి సిబ్బంది ఉన్నారు.



# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ◆ అధికారులు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించాలి
- ◆ అదనపు కలెక్టర్ రెవిన్యూ కే అనిల్ కుమార్



**మరిపెడ,ఆగస్టు 17,మేజర్ న్యూస్(సూర్య):** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలని పద్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.అనిల్ కుమార్ అన్నారు.ఆదివారం ఆయన మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జి,ఎడ్జెర్ల చెరువులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరదల వలన సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ స్థాయి నుండి ప్రత్యేక అధికారులు గ్రామస్థాయి సిబ్బంది వరకు క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందు చర్యలు తీసుకునే విధంగా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఆదేశించినందుకు వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులలో ఉండాలన్నారు.వాగులు వంతెనలు చెరువులు కుంటలు బ్రిడ్జిలు తదితర అన్ని సమస్యల ఆత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలన్నారు సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి జిల్లాలో రేపటి వరకు రెడ్ అలర్ట్ ఉండడంతో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వీడియో కాన్ఫిగరేషన్ కాన్ఫరెన్స్ ద్వారా సూచించినందున అందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటికే జిల్లాలలో విపత్తుల నివారణ సిబ్బంది,ఎన్ డి ఆర్ ఎఫ్, బృందాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేస్తూ ఉండాలన్నారు. పూర్తిస్థాయిలో ప్రస్తుతానికి జిల్లాలలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో ప్రత్యేక అధికారులు స్థానిక తహశీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఆర్ ఐ శరత్ చంద్ర,సంబంధిత ఇరిగేషన్,ఆర్ అండ్ బి సిబ్బందులు ఉన్నారు

## ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభం

**గార్ల అగస్ట్ 17 మేజర్ న్యూస్ ( సూర్య )** మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంక్ ఎదురుగా ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ను సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రారంభించినారు. యజమాని సొసైటీ చైర్మన్ ను శాలువాతో సత్కరించారు.ప్రోపరేటర్ నరేష్ కుటుంబ సభ్యులు పుట్టినరోజు సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల యూరియా సమస్యను పరిష్కరించాలి



## - మంగళపల్లి హుస్సేన్

**మహబూబాబాద్ ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య)** మహబూబాబాద్ జిల్లా లో పలు రైతువేదికలు,సహకార సంఘాల కేంద్రాలను సందర్శించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫర్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ సందర్శించారు. రైతులకు సరిపడా యురియా అందించాలంటూ మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి,నెల్లికుదురు, తొర్రూర్, మరిపెడ,డోర్నకల్, కురవి,కేసముద్రం, మహబూబాబాద్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల వద్ద,సహకార సంఘాల కేంద్రాల ఎదుట, రహదారుల పై రైతులు రాస్తారోకో చేపట్టాల్సిన ఖర్మ ఏంటని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ వెంటనే సత్వర చర్యలు తీసుకుని రైతుల సమస్యలు తీర్చాలని నేషనల్ హ్యూమాన్ రైట్స్ ఫర్ జస్టిస్ జాతియ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు కురుస్తుండడంతో మొక్క జొన్న, వరి సాగు చేసే రైతులకు సరైన సమయమంలో యూరియా ఎంతో అవుసరమవుతున్న నేపథ్యంలో ఎరువుల కోసం రైతులు క్యూలైన్ లో నిల్చోవాల్సిన దుస్థితి,ధర్నాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ధ్వజమెత్తారు.రైతులకు తమ ఆధార్ కార్డుకు రెండు బస్తాలు యూరియా అందచేయడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నరన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు సరిపడా యురియాను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దె వీరభద్రం, మహబూబాద్ జిల్లా కమిటీ సభ్యులు గాదె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దళితరత్న అవార్డు అందుకున్న ఇంద్రాల ఉపేందర్



**దేవరుప్పుల ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల సుపరిచితుడు గుండాల మండలం మడిపడిగ గ్రామానికి చెందిన సామాజిక సేవకులు ఇంద్రాల ఉపేందర్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. బాల్య విద్యాభ్యాసం చేస్తున్న రోజులలోనే సామాజిక సేవ రంగాలలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది అభాగ్యులకు రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడి పలువురి మన్ననలు పొందాడు. వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్ర భారతి లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో దళితరత్న అవార్డును ఇంద్రాల ఉపేందర్ కు సినీ నటుడు బాబు మోహన్ జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాస్ ఇతర ప్రముఖులు అందజేశారు. దళితరత్న అవార్డు అందుకున్న ఇంద్రాల ఉపేందర్ ను పలువురు విద్యావంతులు మేధావులు సామాజిక సేవ కార్యకర్తలు గ్రామస్తులు స్నేహితులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**పాలకుర్తి ఆగస్ట్ 17 మేజర్ న్యూస్ (సూర్య):** శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పాలకుర్తి యాదవ సంఘం పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న అన్నారు. పాలకుర్తి పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో గుడివాడ చౌరస్తాలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా స్థానిక శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పండ్లు, అటుకులు,బెల్లం కలిపిన వెన్న, పెరుగు ,మీగడ నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రీకృష్ణ భగవానుడిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు నీరాజనం, మంగళహారతులతో స్వాగతం పలికారు. దీంతోపాటు సాయంత్రం పాలకుర్తి గుడివాడ చౌరస్తాలో అశేషంగా హాజరైన ప్రజల మధ్య ఉట్లు కొట్టుట,జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా సలేంద్ర సోమన్న మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు ఒక గొప్ప అవతార పురుషుడు అని, భగవద్గీత ద్వారా జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్పి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపారని అన్నారు. ఇలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సారగొల్ల చిలువేరు గట్టయ్య, కత్తుల యాకయ్య, కొంగరి ఐలోని, కత్తుల గణేష్,బెల్లి యుగేందర్, సలేంద్ర శ్రీనివాస్, కొంగరి సంతోష్, కత్తుల గణేష్, సలేంద్ర గట్టయ్య, చిలువేరు సోమనర్సయ్య, సలేంద్ర మల్లయ్య, చిలువేరు గజేందర్, కత్తుల సోమన్న, బెల్లి కుమార్,బెల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - గౌడ సంఘం నాయకులు



**పాలకుర్తి ఆగస్ట్ 17 మేజర్ న్యూస్ (సూర్య)** బహుజన విప్లవ చక్రవర్తి, వీర యోధుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని గౌడ సంఘం నాయకులు కోరారు.పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం వద్ద కార్యక్రమం కలదని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు హాజరవుతారని వారు తెలిపారు.కావున వివిధ బహుజన సంఘాల నాయకులు, గీత కార్మిక సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు,అన్ని కుల సంఘాల నాయకులు,గౌడ సంఘ ప్రతినిధులు, గౌడ సంఘ నాయకులు, అధికారులు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, ఎంబీసీ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్,ఓబిసి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, మాజీ ఎంపీపీ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్,కమ్మగాని నాగయ్య గౌడ్, మెరుగు ఉప్పలయ్య గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, కోలా వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడికి ఆశీర్వాదం శుభాకాంక్షలు..

### - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
### - టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**దేవరప్పుల ఆగస్టు 17 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి వివాహ వేడుక హైదరాబాద్ లోని ఓ వేడుక మందిరంలో నిర్వహించగా ఆ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు లొడంగి అశోక్ యాదవ్, హరిచందర్, సురేష్, వెంకట్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# దొంగ ఓట్లు సృష్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి,ఎలక్షన్ కమిషన్

- మండల అధ్యక్షులు కమలాపూరం రమేష్
- మోడీ, ఎలక్షన్ కమిషన్ రాజీనామా చేయాలని డిమాండ్
- పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్

**ఆత్మకూరు ఆగస్టు 17, మేజర్ న్యూస్ (సూర్య):** కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ,దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తూ భారత ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందిని కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఏఐసిసి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ సెంటర్ వద్ద కొవ్వొత్తులతో నిరసన చేసి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేశారు.అనంతరం కమలాపురం రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న కేంద్ర ఎలక్షన్ కమిషన్ కు బిజెపి ప్రభుత్వానికి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పోరాటం దేశ ప్రజల హక్కును కాపాడటం కోసమని ఓటు హక్కు హరించిన బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ఈసీ (కేంద్ర ఎలక్షన్ కమిషన్ )బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేసిందని డూప్లికేట్ ఓట్లను సృష్టించేది, తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేనని రాహుల్ గాంధీ నిరూపించారు.ప్రశ్నించే గొంతులను బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయడం హేయమైన చర్యఅని మండిపడ్డారు.ప్రజలు ఇప్పటికైనా వివేకులై మేలుకొని బీజేపీ నీ మరియు కేంద్ర ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మార్త సుమలత రజినీకర్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, లింగయ్య, రాజు,ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల రాజకుమార్, పెరుమాండ్ల శివ, కరీం, వెల్దే వెంకన్న, శ్యామ్, ప్రసాద్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....



## అడవి జంతువు వేటాడిన వారిపై కేసు



**కొత్తగూడ, ఆగష్టు 17 (మేజర్ న్యూస్ ( సూర్య) :** అడవి జంతువు వేటాడిన ముగ్గురిపై కేసు నమోదు చేశామని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే కొత్తగూడ మండలం దుర్గారం (అమృతండా) లో అటవీ జంతువు మెకం (కనుజు)ను వేటాడరన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు కారకుల ఇండ్లల్లో తనిఖీ చేసి మెకం (కనుజు) మాంసం,ఉచ్చులను స్వాధీనం చేసుకుని అందుకు గల కారకులైన నర్సింహా, ఉపేందర్, సుధాకర్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు వహించాలి
- జిల్లాలో విస్తృతంగా పర్యటించిన ఇన్చార్జి కలెక్టర్ అదనపు కలెక్టర్

**గార్ల అగష్టు 17 మేజర్ న్యూస్ ( సూర్య )** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ కె. అనిల్ మండలం లోని



రామాపురం లో లెవెల్ వంతెన సీతంపేట పెద్ద చెరువు లను సందర్శించి వరద పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రత్యేక అధికారి హరి ప్రసాద్ తహసిల్దార్ ఎంపీడీవోలకు సూచించారు. జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందులో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వరద ఉధృతి ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండ భారీ గేట్లు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవలన్నారు. ఈ పర్యటనలో ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు హరిప్రసాద్ డాక్టర్ కిరణ్ కుమార్ స్థానిక తహసీల్దార్ శారద సీఐ రవి కుమార్ ఎస్ ఐ రియాజ్ పాషా ఎంపీడీఓ మంగమ్మ పంచాయతీ కార్యదర్శి కిషన్ రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేద్దాం

- ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్

**వరంగల్ టౌన్, ఆగస్టు 17, మేజర్ న్యూస్ సూర్య :** ఎంయూ సిపిఐయు పార్టీ కరిమబాద్ ఏరియా సమావేశం చైతన్య పరపతి సంఘం కరీమాబాద్ లో ఎగేని మల్లికార్జున్ అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా లిఎంసిపిఐయు పార్టీ జిల్లా సహ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోతు సాగర్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారానికి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో దేశంలో నిరుద్యోగం పేదరికం దారిద్రం విలే తాండవం చేస్తుందని తెలిపారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను 11 ఏళ్లకే 1100 సంవత్సరాలు వెనక్కి నెట్టి భారత దేశాన్ని 136 స్థానానికి పేదరికంలో నెట్టేసింది నూతన ఆర్థిక విధానాలతో ప్రజలు ఆదాయాలు పెరగకుండా అప్పుల ఊబిలో పేదరికంతో అవస్థలు పడుతూనారు నేటికీ 80 కోట్ల మంది ప్రజలు సంక్షేమ పథకాల యొక్క అవసరాలు తీర్చుకునే స్థితికి భారతదేశ ఉందని వారు అన్నారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరం ఎంతైనా ఉందని దేశ అభివృద్ధికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమని అన్నారు ఈ దేశంలో కుల మతాలకతీతంగా ప్రజలందరికీ సమన్యాయం చేయగల సిద్ధాంతం ఒక మార్క్సిజం లోనే ఉందని గుర్తు చేశారు అమెరికా లాంటి దేశంలో యువకులంతా కమ్యూనిస్టులు అధికారంలో రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు ప్రపంచ శాంతికి కమ్యూనిస్టులే మార్గదర్శకం వహించగలరని వారు గుర్తు చేశారు ప్రజా సమస్యలపై భవిష్యత్తులో క్షేత్రస్థాయి ఉద్యమాల్ని నిర్మించాలని పార్టీ విస్తరణకు పార్టీ సభ్యులు ఈ ప్రాంతంలో పెరిగేటట్టు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఐత నాగేష్ పాల్గొని మాట్లాడారు అనంతరం కరీమాబాద్ ఏరియా కమిటీ 32 33 39 40 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో తో కూడిన నూతన ఏరియా కమిటీ 9 మందితో ఏర్పడింది ఈ కమిటీకి కార్యదర్శిగా ఐత నగేష్ సహాయ కార్యదర్శి గా ముక్కెర రామస్వామి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ సభ్యులుగా ఎగేని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ బాపు రామస్వామి ఎన్ రాజు పి తిరుపతి జయమ్మ ఎండీ అక్బరుద్దీన్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు, రమేష్ శివ వలపదాసు శివకుమార్ ఆడెపు శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు

